

# ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్

# FCN హోమ్

**షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ.**

స్వలాభాపేక్ష లేకుండా సమాజసేవే పరమార్థంగా దీనజనుల సంరక్షణ కోసం ఆవిర్భవించింది FCN. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఈ హోమ్‌లో 100 మంది పేద వృద్ధులకు, దివ్యాంగులకు, ఉచిత సేవలను అందించడమే మా ప్రధాన ఉద్దేశ్యం. అమెరికాలోని మా మిత్రులు, దాతలు అందించిన సహాయ సహకారాలతో  హైదరాబాదు మహానగరానికి 50 కి.మీల దూరంలో షాద్‌నగర్ సమీపంలో 6.5 ఎకరాల విస్తీర్ణంలో ఆరోగ్యకరమైన వాతావరణంలో FCN హోమ్ ఎంతో కష్టపడి నిర్మించి, జనవరి 2019లో ప్రారంభించామని తెలియజేయుటకు సంతోషిస్తున్నాము.

భగవంతుడు మాకు కలిగించిన ప్రేరణతో గత 20సం॥ల నుండి సమాజసేవలో అలుపెరగకుండా ముందుకు సాగుతూ దిక్కులేని వారికి, నిర్భాగ్యులకు అండగా వుండాలని ఈ FCN హోమ్ భవన సముదాయాన్ని నిర్మించడం జరిగింది.

మాకు తెలిసిన మార్గాలలో తీవ్రంగా అన్వేషిస్తూ దాతలు అందించిన సహాయాన్ని, ప్రేమ, కరుణతో నిస్వార్థంగా సేవ చేస్తున్న మాకు చేయూత నివ్వండి. సమాజ సేవలో మీ వంతు సహాయ సహకారాలను అందించండి. విధివంచితులను ఆదుకోండి. పొరుగు వారిని ప్రేమించుటలో మీ వంతు బాధ్యతను తీసుకోండి. మానవత్వాన్ని చాటండి.

పెళ్ళిరోజు, పుట్టిన రోజు మరియు ఇతర వేడుకల సందర్భంగా వస్త్రదానం, అన్నదానం చేయదలచిన దాతలను ఆహ్వానిస్తున్నాము. మీ కుటుంబ సమేతంగా వచ్చి స్వయంగా ఈ కార్యక్రమములో పాల్గొని వెలకట్టలేని అనుభవాన్ని పొందగలరు. దాతలు క్రింద కనపరచిన ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

సేవాభిలాష కలిగిన సహృదయులు ముందుకు రండి. మీకు చేయాలని వున్నా, చేయలేని సమాజసేవను మా ద్వారా చేయండి. వృద్ధుల, అనాథల జీవితాలలో వెలుగు నింపండి.

సదా మీ సేవలో....


డాక్టర్ గీత, తోమాస్‌రెడ్డి చిత్తా

FCN వ్యవస్థాపకులు



పూర్తి వివరాలకు ఫోన్ ద్వారా సంప్రదించండి. T. శ్రీను: 70320 83054, M. ప్రభాకర్: 83330 97172


Dr. Geetha and Thomas with the Elderly Men



Elderly at play




Thomas with Oligamma


Dr. Geetha with Sayanna

